విజయ - భాద్రపద, ఆశ్వయుజ - [illegible]

[illegible] - 3
[illegible] - 3, 4

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౩.] రాజమహేంద్రవరము: విజయసంవత్సర భాద్రపద ఆశ్వయుజమాసములు. [సంచిక ౩-౪.



పట్టుపురుగులు.

మన దేశములో నెల్లవారు పట్టువస్త్రములను ధరించువారయినను, అనేకులు పట్టులభించెడు మార్గమునుమాత్రము తెలియనివారయి యున్నారు. పట్టు మనకొక విధమయిన యాకుపురుగువలన లభించును. తేనెయీగలు పుష్పములమీఁద వాలి ప్రతిపుష్పమునుండియు తేనెను పోగుచేయునట్లే యీ యాకుపురుగులును చెట్ల యొక్క యాకులను మేసి యాయాకుల నారవలన దారము చేయుటకుఁ దగిన యొకవిధమయిన పదార్థమును కూడఁబెట్టును. ఆకుపురుగువలెనుండి యాకులు మేసెడికాలములో నుండెడి పట్టుపురుగుయొక్క రూపమును పయిపటములో నెడమ వైపున పయి యాకుమీఁదనున్న దానిని బట్టి గ్రహింపవచ్చును. ఈప్రకారముగా [illegible] మేసి [illegible] త పట్టుపురుగు సాలెపురుగు చిన్నజంతువులను పట్టు

కొనుటకయి దారములు వేసి వల పన్నినట్టే తన నోటినుండి యొకవిధమయిన దారమును తీసి చిన్నకొమ్మలమధ్య నాసువసించుటకయి యొకవిధమయిన గూడును కట్టుకొనును. ఆగూడునే మనవారు పట్టుకాయయనియు పీకినికాయయనియు చెప్పెదరు. గూటి నల్లుకొనుటకయి నోటినుండి దారము వేయుచున్నప్పటి పట్టుపురుగు యొక్క రూప మిందలి పటములో నడుగుతట్టున నెడమప్రక్క కొమ్మలమధ్యను జూపఁబడియున్నది. ఈపురుగునకు మీఁదుగానే యది తననోటినుండి దారములు తీసి యల్లుకొనెడు పట్టుకాయ యనఁబడెడు గూటియొక్క రూపము వేయఁబడియున్నది. పట్టుపురు గీవిధముగా గూటి నల్లుకొని దానిని దాని కేకుండ దారములతో మూసివేసి యోగనిద్ర పొందినట్టు లోపల కొంతకాలము పట్టియుండి, ఆకాలమునందు క్రమక్రమముగా తన తొంటిరూపమునంతను మార్చుకొని రెక్కలుగల క్రొత్త యాకుచిలుక యయి యాకాయను భేదించుకొని పయికి వెడలివచ్చి యాకాశమునకెగిరి వినోదకరముగా చెట్లమీఁద వాలుచుండును. పట్టుపురు గీప్రకారముగా తొంటికంటె భిన్నమయిన జన్మాంతరమును బొందుట సృష్టియం దత్యద్భుతముగా నున్నది. ఒక్క పట్టుపురుగుమాత్రమే కాక లోకములోని యితర జంతువు లనేకములుకూడ నీవిధముగా రూపాంతరమును పొందుచుండును. మనము సాధారణముగా నెల్ల గోడలను జూచుచుండెడి గొంగళిపురుగుకూడ నీప్రకారముగానే మన గోడలు మొదలయిన వానిమీఁదికి ప్రాకివచ్చి యక్కడ నొకగూడల్లుకొని యందులో వచ్చినట్లు కొంతకాలముండి యందులో తన పూర్వదేహమును పోఁగొట్టుకొని క్రొత్తదేహమును ధరించి రెక్కలపురుగయి గాలిలోఁబడి యెగిరిపోవును. అటుతరువాత గోడలమీఁద నంటిపట్టుకొనియుండెడి యాగూటిని పరీక్షించెదుపక్షమున, మనమందు దాని పూర్వశరీరముయొక్క రోమములు మొదలయినవానిని జూడవచ్చును. పట్టుపురుగు తన యొక్క రెండవయవస్థయందు పొందెడు రెక్కలుగల యాకుపురుగురూప మిందలి పటముయొక్క యుపరిభాగమునందు కుడిప్రక్క నొకయాకుమీఁదఁ జూపఁబడియున్నది. దీని యీరూపమునకును మొదటిరూపమునకును ఎంతవ్యత్యాసమున్నదో చూచితిరిగదా! పట్టుపురుగు రెక్కలుగల యాకుచిలకయయి గూటిని భేదించుకొని పయికిరాకముందు మనుష్యులా పట్టుకాయల నెల్లను కోసి పోగుచేసి వానిని వేడినీళ్ళలో వేయుదురు. అట్లు వేయుటవలన లోపలనున్న పురుగు చచ్చిపోఁగా తరువాత పట్టుకాయ చుట్టునున్న దారములనుతీసి వానితో పట్టువస్త్రములను నేయుదురు. ఆపట్టువస్త్రములనుగా నేయుటకుముందు వానికి నానావిధములయిన రంగులనువేయుదురు. ఇట్లు నేయఁబడిన పట్టువస్త్రములు మి... ని శ్రుచుపుగా ...

టగయే కాక నూలిబట్టలకంటె మిగుల గట్టిగా కూడ నుండును. యుక్తకాలములో పట్టుకాయలను వేడినీళ్ళలో వేసి లోపలిపురుగులను చంపక యవి కాయలను భేదించుకొని పయికివచ్చునంతకును నూరకున్నపక్షమున, పట్టుదారములు ముక్కలు ముక్కలయి నిరుపయుక్తములగును. అనేకదేశములయందు జనులు పట్టునిమిత్తమై పట్టుపురుగులను పెంచి కాపాడుచు, వానిమేతనిమిత్తమయి యవి మేయఁదగిన చెట్లను తోటలుగా వేసి వ్యాపారము చేయుదురు. తల్లిపురుగు ఆకులమీఁద గుడ్లను పెట్టఁగా నాగుడ్లలోనుండి పట్టుపురుగులు పుట్టును.

కృతివిమర్శనము.

బిల్వేశ్వరీయము— ఈ యాంధ్రనిర్వచన పద్యకావ్యము మద్రాసు ప్రెసిడెన్సి కాలేజి తెనుఁగుపండితులగు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నశర్మగారిచే రచియింపఁబడినది. ఇది బిల్వేశ్వరక్షేత్రమాహాత్మ్యమును దెలుపును. ఈగ్రంథము దాదాపుగా మూఁడువేల యేనూఱుపద్యములను గలదయి బహుకథలతోఁ గూడి యున్నది. మేము చదివినంతవఱకు గ్రంథము మొత్తముమీఁద రసపుష్టి కలదిగాను మృదువుగాను నిర్దుష్టముగాను సుబోధముగాను నున్నది. ఈపుస్తకమునం దీకాలపు వారి కింపుగా నుండని యతిశయోక్తులు మొదలయినవానిని సాధ్యమయినంతవఱకు రానీయక కవిస్వభావోక్తులనే యధికముగాఁ గూర్చియున్నాఁడు. మఱియు నీగ్రంథమునందు పంతులవారు క్రొత్తగా కనిపెట్టిన యక్షరసాంఖ్య రహస్యములుకూడఁ గొన్నిచోట్లఁ దెలుపఁబడియున్నవి. మంచికాగితముల మీఁద స్ఫుటమయిన క్రొత్త యక్షరములతో పాదక్రమమున ముద్రింపఁబడియున్న యీపుస్తకము కావలసిన వారు గ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నముపంతులవారికి చెన్నపురికి వ్రాసి తెప్పించుకొనవలెను. దీనివెల రు ౧-౮-౦లు. పంతులవారి కవిత్వధోరణిని దెలుపుటకయి యీగ్రంథగతములైన యాఱు బింబములనుండియు నాఱుపద్యముల నెత్తి యిందుఁ బ్రచురించుచున్నాము:—

ఉ॥ ఓమన బిల్వమాట నెవఁ డోంకృతినాథుఁడు బిల్వనాథుఁడౌఁ
గామిత సత్ఫలంబులిడు ఖ్యాతిగ బిల్వపురి న్నతాళికిన్
ప్రేమను ధక్కవర్ణముల వెల్లడిసేసెను మున్ను బిల్వ సం
ఖ్యా మహిమాప్తి వాఁడు ప్రణవాత్మకుఁ డట్టి శ్రీశు నెన్నెదన్.—ప్ర.బిం.

శా॥ గంగ న్విష్ణుపదిం ధరించెను శృంగాగ్రప్రాయ నీయొడలన్
రంగారంగను భూభృదీశతనయారత్నంబు నన్నేల యా
భంగిం దాల్పవు క్రిందు చేసెదవు తద్భావంబు నీకిట్టిదే
యుంగ శ్రీవిభవంబుతో గరళకంఠా యన్న నయ్యార్యతోన్.— ద్వి. విం.

ఉ॥ అక్కడ లక్ష్మి యాత్మపతి నజ్ఞతచేతను దూలనాడి యా
పక్కి హుమాయు తేఁడు దనుఁబాసిచన న్మగఁ డెందుఁబోయెనో
యెక్కడనుండునో యెఱుఁగ నెట్లగునంచు దురంతచింతచేఁ
జిక్కి తుషార్ తుషం దిరిగి చేరను బిల్వవనమ్ము నిమ్ముగన్.— తృ. విం.

చ॥ విబుధు లభీష్టము ల్దొగిని వేఁడ శ్రుతుల్మనగూడ సన్నుతుల్
ప్రబలుచు పాడులాడ సురరామలు వేడుకనాడ నారదుం
డుబుసున కొప్పఁబాడఁ గొడలొక్కటవీఁకఁగ నల్వకొల్వ మే
రుబలవిపత్తు దిక్పిఖరకోటిఁ గడున్నిగిడించె నప్పటన్.— చ. వి.

మ॥ పుడమిం గల్గు జలంబుఁ గ్రోలమెపుడుం బోల్పొందఁ బర్జన్యుఁడే
యిడు వర్షోదకబిందువుల్గొనెదమం చేతెంచె స్తోకంబు ల
ప్పుడె యస్తోకములై ఘనాకృతిని యొప్పంగోరుదుర్గాక పెల
పెడలన్ హీనులప్రాపు కేఁడరు గదా యీధన్యుల్కవుల్పండితుల్.— పం. విం.

మ॥ జనులెల్లం జెలరేఁగి తన్నుఁ జెగడన్ సైరింపలేకాత్మ నా
యన రొంతేనియు వంతతో నపయశోయుక్తిన్ కింపుత్యనా
యనసూక్తిన్ స్మరియించి దత్తణము ఖుద్దైపోయె సంత్యక్త స
ద్వాక్తానందన బంధుమిత్రజనుఁడై భరిస్తుండు గప్పుండునై.— మ. విం.